నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 13 ఆగస్టు 2023



కోష గుట్ట దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల పట్టణం లోని కోష గుట్ట వద్ద హాజ్రత్ సయ్యద్ మోహబ్బత్ అలిషా (ర.హా) ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే డా ". చర్లకొల్ల లక్ష్మారెడ్డి దర్గా దగ్గరకు వచ్చి దర్శించుకున్నారు. . కుల మతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవాలు చేసుకుంటున్నారన్నారు. వారిని అభినందించారు. హిందూ ముస్లింలు అందరూ అన్నదమ్ముల కలిసి ఉండాలన్నారు .ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు మొహమ్మద్ జాబెర్, నయీమ్ ఇర్ఫాన్, సయ్యద్ ఆల్మాస్ లు లక్ష్మారెడ్డి గారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,మున్సిపల్ ఛైర్పర్సన్ దోరెపల్లి లక్ష్మి రవీందర్, అభిమన్యు రెడ్డి, మరియు మున్సిపాల్ కౌన్సిలర్స్, మార్కెట్ డైరెక్టర్లు, మహమ్మద్ ఇమ్రాన్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





మూడు నెలల ముందే కిక్కు

- కిక్కేస్తున్న మద్యం టెండర్లు
- ఆదాయము లక్ష్యంగా అప్కారి శాఖ అర్జులు
- ఈనెల 18 చివరి తేదీ కాగా 21న డ్రా తీసే అవకాశం
- బెల్ట్ షాపులు అక్రమ అమ్మకాలపై దృష్టి లేదు
- మద్యం నియంత్రణపై చర్యలు కరువు

మద్యం తాగకుండానే కిక్కేస్తుంది. మద్యం టెండర్లకు ఇంకా మూడు నెలల సమయం ఉండగానే టెండర్ల ప్రక్రియ మొదలు కావడం పలు విమర్శలకు తావిస్తోంది.ప్రజల ఆస్తిపాస్తులతోపాటు ఆరోగ్యాలను పీల్చి పిప్పి చేసే మద్యం నియంత్రణపై పాలకులు దృష్టి సారించలేదు. ఒక్కో దరఖాస్తుదారుపై రెండు లక్షల భారం వేయడమే గాక మార్కెట్లో విచ్చలవిడిగా మద్యాన్ని అమ్మేలా ప్రోత్సహిస్తున్నారు.మద్యం పాలసీలో ప్రజల ఆరోగ్యం ఆర్థిక పరిస్థితులపై సైతం దృష్టి పెడితే బాగుంటుందని మహిళా సంఘాలు అంటున్నాయి. మద్యం సేవిస్తే ఆరోగ్యానికి హానికరం అనే నినాదం నేడు క్రమంగా కనుమరుగవుతుంది.

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 264 వైన్ షాపులు 42 బార్ అండ్ రెస్టారెంట్ లు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మూడు నెలల ముందే వైన్ షాపులకు టెండర్లను పిలిచింది. 2023-25 సంవత్సరానికి గాను.. మరో రెండు మూడు రోజుల్లో వైన్ షాపులకు టెండర్లు ముగియనున్నాయి.. వచ్చిన దరఖాస్తులను లాటరీ ద్వారా దుకాణాలను ఎంపిక చేస్తారు. ఈ దరఖాస్తులకు ఈ నెల 18న చివరి అవకాశం ఉందని ఆబ్కారీ శాఖ తెలిపింది. ఇక, ఈ నెల 21న డ్రా పద్ధతిలో ఈ వైన్ షాప్స్ ను కేటాయిస్తారని తెలుస్తోంది.అయితే, 2021లో మాదిరిగానే ఈసారి దరఖాస్తుల విక్రయాల ద్వారా అధికంగా నిధులు సమకూర్చడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ ప్రక్రియ చేపట్టింది. రాష్ట్రంలో మద్యం దుకాణాల సంఖ్య 2,620కి ఉన్నాయి. మద్యం అమ్మకాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొత్త మద్యం దుకాణాల్లో భాగంగా గౌడ్ లను 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కేటాయించింది.కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీలు లాటరీ ద్వారా మద్యం షాప్స్‌ను ఎంపిక చేస్తారు. ఈ నేపథ్యంలో గౌడ్స్ కు 363, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 కలిపి మొత్తం 756 మద్యం దుకాణాలను రిజర్వేషన్ల ప్రతిపాదికన కేటాయించగా.. మిగిలిన 1864 వైన్ షాప్స్ ఓపెన్ కేటగిరిలో ఉంటాయని ఉంటాయని తెలుస్తోంది.



డ్రా లో దుకాణం వస్తే

డ్రాలో దుకాణం వస్తే 50 లక్షలు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. అందులో 50 లక్షలు ఒకటిలో ఆరోవంతు చొప్పున 8.33 లక్షలు ముందుగానే చెల్లించాల్సి ఉంటుంది.55 లక్షలకు, 9.16 లక్షలు చెల్లించడమే గాక బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి. డీపీఈ ఓ పేర చెక్కులు అందజేయాల్సింది. రెండు సంవత్సరాల కాలంలో నడిచే దుకాణాలకు టెండర్ల ప్రక్రియ ముగిసి మరికొద్ది రోజుల్లోనే దుకాణాలు రానున్నాయి.

ప్రజల ఆరోగ్యం గాలికి

మద్యం టెండర్ల విషయంలో హడావుడి చేస్తున్న పాలకులు ప్రజల ఆరోగ్యం పై ఏమాత్రం పట్టింపు లేదు. ముఖ్యంగా మద్యం నమ్మకాలలో నియంత్రణ అనేది మనకు ఎక్కడ కనబడదు. పంద్రాగస్టు 26 జనవరి తో పాటు జాతీయ పండుగలలో సైతం నిబంధనలను అతిక్రమిస్తున్నారు. పొద్దు పోయేదాకా దుకాణాలు తెరవడం వల్ల అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా మద్యం ధరలు పెంచి ప్రజల జేబులకు చిల్లులు వేయడమే గాక వారి ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మద్యం విషయంలో నియంత్రణ చర్యలు చేపట్టాలి

ఒకేసారి మద్యపానం నిలిపియడం చేతకాకపోతే క్రమంగా మద్యపానం చేసేదాన్ని అమలు చేయాలి. ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా పాలకులు చర్యలు తీసుకోవాలి. విచ్చలవిడి అమ్మకాలను నిషేధించాలి.

కందికొండ గీత ఐద్వా జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

నూతన విద్యా విధానం
పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష

- తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కిష్టయ్య

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానం పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మిగిలిపోతుందని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కిష్టయ్య అన్నారు. శనివారం ఎస్‌టిఎఫ్ఐ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం జెండాను స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన నూతన విద్యా విధానం వల్ల పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష అవుతుందన్నారు. సమాజంలో అంతరాలు పెరుగుతాయని అందుకోసం అందరూ పోరాటం చేయాలని కోరారు.ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం హైజాక్ చేస్తుందని ఆరోపించారు.నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, ఆదాయపు పన్ను పరిమితిని 8లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై పోరాటం చేయుటకు ఎస్‌టిఎఫ్ఐ ని బలోపేతం చేసుకోవాల్సిన భాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, జిల్లా కోశాధికారి వి. భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు, నాయకులు శంకర్, శివరాజ్,వెంకటయ్య,శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

' గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి '



నవతెలంగాణ- మహబూబ్ నగర్

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల చివరినాటికి పొడిగించి ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించి, నిరుపేదలందరికీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా10 లక్షల రూపాయలు కేటాయించాలని వారు కోరారు. ఎంతో మంది ఇళ్లులేని పేదలకు అవసరమయ్యే గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కేవలం మూడు రోజులే సమయం ఇవ్వడం వల్ల వేలాదిమంది దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు . దరఖాస్తు తో పాటు అనేక సర్టిఫికెట్లు జత చేయాల్సి ఉన్నందున వాటిని సమకూర్చుకోలేక పోయారని అన్నారు. ఈ పథకం నిరంతర ప్రక్రియ అని మంత్రులు చెబుతున్నప్పటికీ చిందిస్థాయిలో అధికారులు దరఖాస్తులు తీసుకోవడం లేదని అన్నారు . ప్రభుత్వం వెంటనే స్పందించి దరఖాస్తు గ డువును ఈ నెల చివరినాటికీ వరకు పొడిగి ంచాలని డిమాండ్ చేశారు. స్టీలు, సిమెంటు, ఇసుక వంటి వాటి ధరలు విపరీతంగా పెరగడం వల్ల మూడు లక్షల రూపాయలలో ఇల్లు నిర్మించుకునే పరిస్థితి లేదని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐదు లక్షలు , కేంద్ర ప్రభుత్వం తరపున 10 లక్షలు ఈ పథకం కింద కేటాయించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్, అధ్యక్షులు ఏ సత్యం, నాయకులు శ్రీను, సీఐటీయూ నాయకులు జహంగీర్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పుట్టిన సంఘం ' ఎఐఎస్ఎఫ్ '



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో ఎఐఎస్ఎఫ్ ఆవిర్భించిందని సంఘం రాష్ట్ర సహకార దర్శి సిరాజు అన్నారు. శనివారం తెలంగాణ చౌరస్తాలో సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సంఘం జెండాని మాజీ నాయకులు పరమేశ్వర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం మేము చనిపోయిన పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతోమంది యువకిషోరాలను పోగొట్టుకున్నామని తెలిపారు. 87 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మన రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను, మీడియాను చూసి ప్రభుత్వం జంక్కుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. దేశ స్వతంత్ర, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన జాతీయ విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ ఒక్కటేనని అన్నారు. విద్యార్థి ఉద్యమాలను అణచి వెయ్యాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్. జిల్లా నాయకులు సురేష్. రాజేష్. నాగేంద్ర. శంకర్. చంటి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్‌మండలంలోని ముదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చింతల యాదయ్య(65) అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించారు. ,అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా చించోడ్ అభిమన్యు రెడ్డి 5000/-రూపాయలు ఆర్థిక సహాయంగా యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ నారాయణ గౌడ్, వార్డు మెంబర్ రాములు, ఆశన్న గౌడ్, గోపాల్ రెడ్డి, టంకారి జంగయ్య, గ్రామస్తులు, నాయకులు, పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామ పంచాయతీలోని బచ్చిరెడ్డి కుంటాతండాకు చెందిన కాట్రవత్ శత్రు నాయక్(95) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి . కాట్రవత్ శత్రు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియలకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు..ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రఘునందన్, సర్పంచ్ కవిత రాంగోపాల్, బిచ్చునాయక్, ఉప సర్పంచ్ భీమ్లా నాయక్, చందర్ నాయక్, శ్రీను, జన్యా, రమేష్, లక్ష్మణ్ తాండవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా జంగమ సమాజ సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా జంగమ సమాజ సంఘం నాయకుల ప్రమాణ స్వీకారం ఆదివారం జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మొట్ట మొదటి సారిగా ఎన్నుకున్న నూతన జంగమ సమాజ సంఘం కమిటీ నిర్మాణం కోసం ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఆయన సమక్షంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు.

రెండోవ ఏఎన్ఎం లను క్రమబద్ధీకరించండి



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్ఎం లను ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్, రెండవ ఏ ఎన్ ఎం ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయమ్మ మంజుల డిమాండ్ చేశారు. శనివారం టిటిడి కళ్యాణ మండపం దగ్గర వంట వార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎం నోటిఫికేషన్ ఇవ్వకుండా రెగ్యులరేషన్ చెయ్యాలని కోరారు. కరోనా కాలంలో ఆన్‌లైన్‌ల్లో , ఆఫ్లైన్ గాని ఎన్ని పనులు పెట్టిన ప్రభుత్వానికి ప్రతిష్ఠ తేవడానికి మేము పనులు చేశామని తెలిపారు. ప్రభుత్వం మొండి వైఖరి వ్యవహరించకుండగా తక్షణమే మా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే పరిష్కరిష్కారం చెయ్యకపోతే 16 తేదీ నుండి సమ్మెను ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో అలివేల, వెంకట నరసమ్మ, గిరిజ, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, పద్మజ , రాధిక, సునీత ,శోభ తదితరులు పాల్గొన్నారు.

సుప్ప ప్రకాష్, శ్రీశైలం యాదవ్ బర్త్ డే సంబురాలు





నవ తెలంగాణ - బాలానగర్

సేవాలాల్ జాతీయ అధ్యక్షుడు శీను నాయక్ బర్తే సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన పట్ల ప్రభాకర్ రెడ్డి రాజాపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.

బాలానగర్ మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ బాలానగర్ మండల్ అధ్యక్షులు సుప్ప ప్రకాష్ జన్మదిన సందర్భంగా శనివారం శాలవతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జడ్చర్ల టిఆర్ఎస్పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పలువురు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు

ఘనంగా ఎర్ర సత్యం వర్ధంతి

- చిరకాలం ప్రజల హృదయాల్లో నిలిచిన సత్యమన్న
- మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సత్యమన్న చిరకాలం ప్రజల హృదయాల్లో నిలిచే ఉంటారని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎం. సత్యనారాయణ (ఎర్ర సత్యం) వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సత్యమన్న చౌరస్తాలో సత్యమన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్,



బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, హన్వాడ ఎంపీపీ బాలరాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, దోమ పరమేష్, గౌలివీరు, మాల్యాద్రి రెడ్డి, డి కృష్ణ, రఘుపతి గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి కాసిం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి కాసిం, ఎంపీపీ బాలరాజ్ సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య టిఆర్ఎస్ నాయకులు జంబులయ్య పాల్గొని మాట్లాడారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం తన లక్ష్యమని చేసిన గొప్ప మనిషి ఎర్ర సత్యం అని కొనియాడారు. ఆయన ఆశల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లక్ష్మయ్య, దస్తయ్య పలువురు పాల్గొన్నారు.



మంత్రిపై పోలీస్ ఎఫ్ఐఆర్ ప్రజాస్వామ్య విజయం

- జాతీయ జెండా ఎగరవేసి అవకాశం ఇవ్వద్దు
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

2019 ఎన్నికలలో తప్పుడు నామినేషన్ పత్రాలు ఇచ్చి గెలుపొందిన రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి పై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రజాస్వామిక విజయ మని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా పనిచేస్తున్న శ్రీనివాస్ గౌడ్ అనేక అక్రమాలు అవినీతి అరాచక పాలనకు కోర్టు ప్రాథమికంగా దోషిగా తేల్చిందని వారు



తెలిపారు. క్రిమినల్ ఆలోచన గలిగిన శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ఉద్యమ నాయకుడిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన చివరకు న్యాయం గెలిచిందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాఘవేందర్ రాజు గత ఐదు సంవత్సరాలుగా మంత్రి చేస్తున్న తప్పులు, అవినీతి, అక్రమాలపై పోరాడుతున్నారని తెలిపారు. తాను ఎన్నికల కమిషన్కు ఇచ్చిన పత్రాలలో కుట్రపూరితం, ఫోర్జరీ, చీటింగ్ చేశారని అభియోగాలపై న్యాయస్థానం అతనిపై కేసు నమోదు చేయాలని ఆదేశించిందన్నారు. పట్టణం లోని రెండవ పోలీస్ స్టేషన్ ఆదేశించిన ఇక్కడ పనిచేస్తున్న వారు ఒకే సామాజిక వర్గానికి చెందిన డీఎస్పీ. ఎస్సై, సిఐ ఉండడం వలన విచారణ సమగ్రంగా జరగదని వారు అన్నారు. రాష్ట్ర డీజీపీ స్పందించి ఇక్కడి పోలీస్ అధికారులను తక్షణమే బదిలీ చేయాలని వారు కోరారు. ఈ కేసులో ఉన్న మిగతా ప్రభుత్వ అధికారులను ఉద్యోగం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. మన ప్రజలు ఎంతో పవిత్రంగా భావించే జాతీయ జెండా ఆగస్టు 15వ తేదీన ఈ మంత్రి జండా ఎగుర వెయ్యకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంత్రి వాళ్ళ అన్యాయానికి గురైన ఈ నియోజకవర్గానికి చెందిన ప్రజలందరూ ముందుకు వచ్చి ధైర్యంగా చెప్పాలని వారు కోరారు. మంత్రి అరాచక పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగే వరకు మా పోరాటం ఉంటుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా అమర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వసంత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు
- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ధర్నా..



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు తెలిపారు. శనివారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాట భాగంగా జిల్లా కేంద్రంలో స్థానిక టిటిడి కళ్యాణమండపం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్,కె. రవికుమార్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆదిత్య ఎస్. వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మహమూద్, నవీన్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పెన్షన్ విధానం మరియు నూతన విద్యావిధానం అని,ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం కబ్జా చేస్తుందని, భవిష్యత్తులో శాస్త్రీయ విద్యావిధానం ఎండమావే అని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై సరైన సమయంలో స్పందించకుండా తాత్సరం చేస్తూ ప్రస్తుతం కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చిందని, కొత్త నియామకాలు లేవని,పి.ఆర్.సి. కమిటీ వేసి ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలన్నారు. ఆదాయపు పన్ను పరిమితిని 8లక్షల వరకు పెంచాలన్నారు. డిఎస్‌సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని,,317బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు ఎన్. కిష్టయ్య, శ్రీశైలం, పి.ఉమాదేవి, భాస్కర్,వెంకటయ్య, శ్రీనివాసులు, శంకర్, శివరాజ్, వెంకటయ్య, అజయ్, నర్మద,వెంకటయ్య,జయంతి, నరేష్,వామన్ కుమార్, ఖాదరయ్య, అర్చన, ఆశప్ప వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బర్త్డేలకు అడ్డ ..బాలానగర్ గడ్డ ?

- బస్టాండ్లో కూడలి వద్ద బర్త్డేలు జరిగేతే..?
- ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు.?
- ట్రాఫిక్ జామ్, ప్రయాణికుల ఆందోళన

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్, రాజాపూర్ మండల కేంద్రంలో ఏ గ్రామంలో వ్యక్తి బర్త్ డే అయితే మండల కేంద్రం లోని బర్త్డే సెలబ్రేషన్ చేసుకుంటున్నారు. ఆ బర్త్డేలకు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరు కావడంతో జాతీయ రహదారి పైన ట్రాఫిక్ నిలిచిపోతుంది. ఎవరికైనా ఎలాంటి ప్రమాదం జరిగితే దీనికి



బాధ్యులు ఎవరు అవుతారని ప్రయా ణికులు స్థానికులు అన్నారు. బర్త్డే సందర్భంగా డీజే పర్మిషన్ .స్టేజి పర్మిషన్ లేకుండా ఎవరి ఇష్టాను సారంగా జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద సెలబ్రేషన్ చేసుకోవటం ఏమిటని స్థానికులు, ప్రయాణికులు అన్నారు. బర్త్డే చేసుకునేవారు మారుమూల ప్రాంతంలో ఎక్కడైనా చేసుకుంటే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని స్థానికులు అన్నారు. శనివారం బాలానగర్ టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సుప్పా ప్రకాష్ బర్తడే కు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరవుతుండగా అదే సమయంలో సేవాలాల్ యువసేన సభ్యులు శీను నాయక్ అదే సమయంలో ఎమ్మెల్యేలు భారీ గజమాలకు ఆహ్వానించగా ట్రాఫిక్ నిలిచిపోయింది.దీంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.పోలీసులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలిపారు. బర్త్డే సెలబ్రేషన్ లో ఎవరి ఇంట్లో వాళ్ళు చేసుకుంటే వారికి మంచిది స్థానికులు సూచించారు.



ఏదుల రిజర్వాయర్ పర్యావరణ అనుమతులపై సంబురాలు



రేవల్లి : రేవల్లి మండల కేంద్రంలో శనివారం ఏదుల రిజర్వాయర్ " పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల " పథకానికి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతులు ఇచ్చింది. ఈ సందర్భంగా, ఏదుల రిజర్వాయర్ దగ్గరికి మంత్రి నిరంజన్ రెడ్డి గారి నాయకత్వంలో రైతులు రేవల్లి మండల కేంద్రంలో సంబురాలు భారీ బైక్ ర్యాలీతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సేనాపతి, జడ్పీటీసీ భీమయ్య, సర్పంచ్ గౌతమి, శివరామిరెడ్డి, నాగపూర్ ఎంపీటీసీ శ్రీశైలం, నాగపూర్ సర్పంచ్ జ్యోతి శ్రీను, నారాయణ, కిరణ్, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ లో విద్యార్థి ప్రతిభ

నవ తెలంగాణ- ఆత్మకురు

ఆత్మకూరు పట్టణానికి చెందిన పి.జె విశ్వేశ్వర్ చైతన్య రాణి దంపతుల కుమారుడు, టి .శివవరున్ వైద్య విద్యలో ప్రతిభ సాధించి ఎంబీబీఎస్ పూర్తిచేసి అవుట్ సర్జన్ లోడాక్టరేట్ పట్టా సాధించారు. 2012 సంవత్సరంలో కరీంనగర్ జిల్లా ప్రతిమ మెడికల్ కళాశాలలో ప్రవేశం పొంది 2023 లో హౌస్ సర్జన్ డాక్టర్ రేట్ పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల స్నాత్సకోత్సవం కార్యక్రమంలో కళాశాల డిన్ అచంత వివేకానంద మెడికల్ సూపర్డెంట్ ఇజ్రాయిల్ చేతుల మీదుగా శివవరన్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజా ప్రతినిధులు ,ప్రముఖులు శివ వరన్ కు అభినందనలు తెలిపారు.



సరోజినీ ఆస్పత్రి వైద్యులకు అభినంధనలు

నవ తెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రంలోని సరోజిని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యులు అరుదైన వైద్యం అందించారు. సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో హను మంతు అనే పేషంటు శుక్రవారం అర్ధరాత్రి తీవ్రమైన ఆయాసం, ఉబ్బ సంతోషంగా ఉన్నారు. అతనికి రక్త పరీక్షలు చేయగా క్రియాటిన్ (కిడ్నీ సమస్య) చాలా ఎక్కువగా ఉండడం రక్తంలో యాసిడ్ శాతం పెరిగి రక్త శాతం తక్కువగా ఉండడం చూసి డాక్టర్స్ వెంబడే స్పందించి ఐసీయూ అడ్మిషన్ చేసుకుని నాన్ ఇన్వేస్సీయూ వెంటిలెటర్ పై అర్ధరాత్రి సమయంలోనే ఎమర్జెన్సీ డయాలసిస్ కూడా చేశారు.ఇటువంటి ప్రక్రియ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మొట్టమొదటిసారి మన శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించి పేషెంట్ ప్రాణాలు బయటపడటం మొదటిసారి. ఇటువంటి ఎమర్జెన్సీ కేసులను హ్యాండిల్ చేసినటువంటి నెఫ్రాలజీ అండ్ జనరల్ మెడిసిన్ డాక్టర్లకు వైద్య బృందానికి ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

దరఖాస్తు చేసుకున్న వారందరికీ గృహలక్ష్మి పథకం అమలు చేయాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

దరఖాస్తు చేసుకున్న వారందరికీ గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 14 గ్రామపంచాయతీలో సుమారు 2300 మంది గృహ లక్ష్మీ పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం గ్రామాలలో అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు రైతులకు తక్షణమే రుణమాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులను , ప్రజలను సమకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పోరాటాల చరిత్ర ఏఐఎస్ఎఫ్ దే : జిల్లా అధ్యక్షులు నరేష్

వనపర్తి : నాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏఐఎస్ఎఫ్, నేడు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నడుం బిగించిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జనిగె నరేష్, డివిజన్ కార్యదర్శి వంశీ అన్నారు. శనివారం వనపర్తి పట్టణం సీపీఐ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఎగరవేసి 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. పొత్తిళ్ళ దశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొందన్నారు. చదువుతూ పోరాడు, చదువు కోసం పోరాడు నినాదంతో ఏఐఎస్ఎఫ్ పని చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్రాలు విద్యార్థి వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని, బిజెపి విద్యను కాషాయీకరించి, శాస్త్రీయ దక్పథాన్ని దెబ్బతీస్తోందన్నారు. రాష్ట్రం విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకు పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ, భాను సాగర్, ప్రసాద్, భాను ప్రకాష్, వెంకటేష్, హేమచందర్, విశాల్, మహిపాల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలి : బీఎస్పీ

నవతెలంగాణ- పెబ్బేరు



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు గ్రూప్-2 పరీక్షను వాయిదావేయాలని పట్టణ అధ్యక్షుడు జె రాముడు అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పెబ్బేరు మండలం సుభాష్ చౌరస్తాలో చౌరస్తా మొత్తం బ్లాక్ చేసి శాంతియుతంగా నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గణపురం కృష్ణ, మండల అధ్యక్షులు గుడిసె రాంబాబు, కోశాధికారి గంధం రామచంద్ర, మహిళా కన్వీనర్ బండారి సుజాత, పట్టణ ఉపాధ్యక్షుడు తిమ్మన్నగారీ అశోక్, జామపల్లి మనోహర్ గుడిసె వేణు, గంధ, అఖిల్, ఆంజనేయులు, శివ, లోకేష్, సాయికుమార్, సోషల్ మీడియా కన్వీనర్ గంధం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై ఇన్ని ఇబ్బందులేంటి ?

- **సర్పంచ్ తీరుపై ఎంఎల్ఏ చిట్టెం అసహనం**

మదనాపురం : మదనాపురం మండలంలోని కర్వెన గ్రామ ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే సమస్యలపై తమ దృష్టికి ఎందుకు తీసుకురాలేదని గ్రామ సర్పంచ్ అనిత రాంచంద్రి నాయక్ పై మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు చిట్టెం రామ్ మోహన్ రెడ్డి అసహనం వ్యక్త పరిచారు.గ్రామంలోని సీసి రోడ్డును ప్రారంభించిన తరువాత సమావేశంలో ఎంఎల్ఏ చిట్టెం మాట్లాడారు.గ్రామస్తులు ఎన్నో సమస్యలతో ఉంటే ఎందుకు తమ దృష్టికి తీసుకురాలేదన్నారు.అమరచింత మండలములోని ఓ తాండ సర్పంచ్ శిల్ప సేవలపై కొనియాడుతూ ఆమె పడ్డ శ్రమపై వివరించారు.పక్కల ఉన్న గోపన్ పేటలో సర్పంచ్ ఆంజనేయులు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి గ్రామాన్ని సస్యశ్యామలంగా ఉంచారని తెలిపారు. .ఆ విధంగా తమ దగ్గరకు ఎప్పుడు అయినా వచ్చి గ్రామ సమస్యలపై తెలుపవచ్చని ఆదేశించారు. కర్వెన గ్రామంలో ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇవ్వడంలో అధికారులు ముందుకు సాగాలన్నారు.ప్రత్యేకంగా రేషన్ షాపును ఏర్పాటు చేసి గ్రామస్తులకు బియ్యం పంపిణీ చేయాలని, ప్రజలెవ్వరు ఇతర గ్రామాలకు వెళ్లి బియ్యం తెచ్చుకునేల ఇబ్బందులు పెట్టోద్దని స్థానిక తహశీల్దార్ అబ్రహం లింకన్ కి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్,గ్రామ అధ్యక్షులు శివ రాములు, తహశీల్దార్ అబ్రహం లింకన్,ఎంపీడీఓ నాగేందర్, సర్పంచ్ ఆంజనేయులు,ఎంపిటిసి కిషన్ నాయక్, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

20న ముస్లిం డిక్లరేషన్ పై సమావేశం

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో ఈద్గా మసీదు దగ్గర శనివారం ఈ నెల 20న చేపట్టబోయే సమావేశం గురించి ముస్లిం మైనార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాలు నుండి మన రాష్ట్ర పాలనలో అందరు రాజకీయ నాయకులు ముస్లిం మైనార్టీ ఓట్లను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ,చాలామంది ముస్లింలు పేదవారీగా జీవనం గడుపుతున్నారని కావున తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ కమిటీ ఆధ్వర్యంలో సమగ్రమైన అధ్యయనం జరిపి ముస్లిం డిక్లరేషన్ నో రూపొందించినదని ,ఇట్టి డిక్లరేషన్ లో 22 డిమాండ్లతో కూడినది, ఈనెల ఆత్మకుర్ పట్టణంలో జరిగే సమావేశంలో ఆవిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గయెూ సుదీన్, అబ్దుల్ గని, యాహియా ,నిరంజన్, ఖదీర్, రఫీక్ , జాఫర్ , జహంగీర్, షాకీర్ ,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ఆదర్శం : ఎమ్మెల్యే

మదనాపురం : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి అన్నారు.మదనాపురం మండలంలోని గోపన్ పేట,కర్వెన,బౌసింగ్ తాండాలలోని పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వము అన్ని పార్టీలకతీతంగా ప్రజలందరికీ అబివృద్ధి పలాలు ఇచ్చిందన్నారు.రైతు బందు,రైతు బీమా, కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్,దళిత బందు, వంటివి చేరుస్తూ ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చోటు సంపాదించుకున్నారని కొనియాడారు.గత ప్రభుత్వాలు అభివృద్ధిని మరచి భ్రష్టు పట్టించిందని వెల్లడించారు. కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహం లింకన్,ఎంపిడిఓ నాగేందర్, డాక్టర్ భవాని రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్,సర్పంచులు ఆంజనేయులు,అనిత, మోతేమ్మ, ఉపసర్పంచులు నర్సింహ చారి,అంజమ్మ,కర్వెన గ్రామ అధ్యక్షులు శివరాములు, అధికారులు,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహా 11 మందిపై కేసు నమోదు

- ఎన్నికల అఫిడవిట్ టాంపరింగ్ వివాదంలో తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహా
- 11 మందిపై మహబూబ్‌నగర్ పోలీసులు కేసు నమోదు
- మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహా 11 మందిపై కేసు నమోదు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల అఫిడవిట్ టాంపరింగ్ వివాదంలో తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహా 11 మందిపై మహబూబ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మహబూబ్‌నగర్ రెండో పట్టణ పీఎస్‌లో 11 మందిపై కేసు నమోదు చేశారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాల మేరకు శ్రీనివాస్ గౌడ్, పలువురు ఎన్నికల అధికారులపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల అఫిడవిట్ టాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిస్తూ ప్రజాప్రతినిధుల కోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే. గతంలో పిటిషన్‌పై విచారణ చేసిన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు.. శ్రీనివాస్‌గౌడ్, పలువురు అధికారులపై కేసు నమోదు చేయాలని మహబూబ్‌నగర్ పోలీసులను ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాలను పాటించలేదని.. వారిపై మహబూబ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేయలేదని పిటిషనర్ రాఘవేంద్ర రాజు మరోసారి కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇవాళ ప్రజాప్రతినిధుల కోర్టు మరోసారి విచారణ చేసింది. వాదనలు విన్న ధర్మాసనం.. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెంటనే సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. కేసు నమోదు చేశారా? లేదా? ఒకవేళ నమోదు చేసి ఉంటే ఎఫ్ఐఆర్ సహా పూర్తి వివరాలు ఇవాళ సాయంత్రంలోగా కోర్టుకు సమర్పించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ), పోలీసులను ఆదేశించింది. మహబూబ్‌నగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే దాన్ని కోర్టు ఉల్లంఘన కింద భావించాల్సి వస్తుందని న్యాయస్థానం హెచ్చరించింది. కోర్టు ఆదేశాల మేరకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహా 11 మందిపై కేసు నమోదు చేశారు.

వెయ్యేండ్ల భవిష్యత్‌కు సీఎం బాటలు : మంత్రి



వనపర్తి : వెయ్యేండ్ల భవిష్యత్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుట్ల చంద్రశేఖర్ రావు బాటలు వేశారని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యావరణ అనుమతులు సాధించిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏదుల రిజర్వాయర్‌లో రైతన్నల సంబురాల సభను శనివారం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సభకు భారీ ఎత్తున రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు వనపర్తి నుండి ఏదుల రిజర్వాయర్ వరకు 300 బైకులతో యువకుల భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏదుల రిజర్వాయర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వెయ్యేండ్ల భవిష్యత్ కోసం సీఎం కేసీఆర్ కలగన్నారని మంత్రి చెప్పారు. ఆయన గులాబీ జెండా ఎగరేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రం తెచ్చిన కేసీఅర్ కు ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. నేడు దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ అభివద్ధితో పోటీ పడలేదన్నారు. ఒకనాడు నీళ్లకు గతిలేని స్థితి .. పశువులకు గడ్డి లేని పరిస్థితి ఉండేదన్నారు. నేడు తెలంగాణలో పండే పంటలు కొనలేమని కేంద్రం చేతులెత్తేసే పరిస్థితికి వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరికి సంక్షేమం, ప్రతి కుటుంబానికి పథకం ఈ ప్రభుత్వం అందజేస్తోందన్నారు. విద్యార్థులకు సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రావడం ఖాయం.. పాలమూరు రంగారెడ్డితో నీళ్లిస్తామని 2009లోనే కేసీఆర్ స్పష్టంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ ప్రాజక్టులు పూర్తిచేశారన్నారు. కొత్తగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2015 జులై 11న శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకానికి రూపశిల్పి కేసీఆరేనని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 10 లక్షల ఎకరాలు, రంగారెడ్డి, నల్గొండల్లో 2.50 లక్షల ఎకరాలకు నీళ్ల అందిస్తామన్నారు. ప్రాజెక్టు కట్టకుండా అనేక రకాల కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. రూ.5 లక్షల చొప్పున రైతులకు ఇచ్చి వారి సహకారాలతో ప్రాజెక్టు పనులు తుది దశకు తీసుకువచ్చామన్నారు. నీళ్ల కేటాయింపు లేదని కేంద్రం, అంద్రా ప్రభుత్వాలు అడ్డుపుల్లలు వేశాయన్నారు. కష్ణా నీటి వాటా తేల్చకుండా కేంద్రం 9 ఏళ్లుగా నాన్చుతున్నదన్నారు. నీటి వాటా తేల్చలేదని కేంద్రానికి ఈ దేశంలోని ప్రజలను బాగుచేస్తుందా అని ప్రశ్నించారు. నీటి వాటా ఎప్పుడైనా తేల్చుకోండి.. మేం ప్రాజెక్టు కట్టడం ఖాయం అని కేంద్రానికి స్పష్టం చేశామన్నారు. కేంద్రం అడ్డంకులు అధిగమించి పర్యావరణ అనుమతులు సాధించామన్నారు. ఇదొక చారిత్రక ఘట్టమని మంత్రి చెప్పారు. చరిత్రలో చాలా తక్కువ నమోదయిన సందర్భం ఇదని తెలిపారు. ఇక్కడ ప్రాజెక్టు వస్తదని, లక్షల ఎకరాలకు నీళ్లొస్తాయని ఎవరూ కలగనలేదన్నారు. మొత్తం 90 టీఎంసీల నీళ్ల సామర్థ్యం గల రిజర్వాయర్లు నిర్మించుకున్నామన్నారు. అన్ని నీళ్లు ఒక్కసారి నిలుపుకుంటే భూగర్భజలాలు ఉబికి వస్తాయన్నారు. భవిష్యత్‌లో ఒకటి, రెండేళ్లు వానలు రాకున్నా వ్యవసాయానికి ఢోకా ఉండదని చెప్పారు. నీళ్లిచ్చిన కేసీఆర్‌కు పాలాభిషేకంతో అభినందించాలన్నారు. ప్రజల కోసం, రైతుల కోసం పనిచేయ చేతగాని నాయకులు ఎన్నికలు దగ్గరకు రాగానే ఊర్ల మీద పడ్డారని మంత్రి విమర్శించారు. అండగా నిలిచిన కేసీఆర్‌ను మీరందరూ ఆశీర్వదించాలని మంత్రి కోరారు. సభ అనంతరం పెద్దమందడి, ఖిల్లాఘనపూర్ మండలాల నుండి 250 మంది బీఆర్ఎస్‌లో చేరారు.

రాష్ట్ర యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడితో మేఘారెడ్డి సమావేశం

వనపర్తి/పెద్దమందడి: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డిని ఆయన స్వగహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘా రెడ్డి శనివారం కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. శివసేనా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన తూడి మేఘా రెడ్డి రాబోయే ఎన్నికలపై చర్చించారు. ఆయన వెంట గోపాల్‌పేట్ మాజీ ఎంపీపీ సత్య శిలారెడ్డి, ఘనపూర్ మాజీ ఎంపిపి రమేష్ గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకులు



లక్కకుల సతీష్, కౌన్సిలర్ బ్రహ్మం, శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాండు సాగర్, అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆవుల రమేష్, నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి జిల్లా తెలుగు ముదిరాజ్ ప్రెసిడెంట్ సీనియర్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, గణపురం మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, పెద్దమందడి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సత్యారెడ్డి, మనగిళ్ల తిరుపతిరెడ్డి, పార్టీలో చేరిన వారిలో బాలకృష్ణ, చందు, నవీన్, అశోక్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

వనపర్తి : జిల్లా బీఆర్ఎస్ నాయకులు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఏదుల రిజర్వాయర్ వద్ద కాంగ్రెస్, బీజేపీ నుండి లక్ష్మణ్ గౌడ్, శివగౌడ్ మిత్రమండలి సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో 70 మంది అన్ని మండలాల యువకులు బీఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

వీపనగండ్ల : బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు బంధు , రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్, సాగునీరు , మిషన్ భగీరథ ,తాగునీరు, గ్రామాలలో సిసి రోడ్లు ,డ్రైనేజీలు, పాఠశాల పునర్నిర్మాణానికి మన ఊరు మన బడి పథకం ద్వారా నిధులు మంజూరు చేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల తీర్చిదిద్దమన్నారు.రైతుల సమావేశాలు నిర్వహించేందుకు రైతు వేదికలను నిర్మించారన్నారు. ఆసరా పెన్షన్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులన పంపిణీ చేశారు. ఏ రాష్ట్రాలలో అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి చెందిందని తెలిపారు.

కోదండరామ్ ను వెంటనే విడుదల చేయాలి : టీజేఎస్



వనపర్తి : గ్రూప్ 2పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద మౌన దీక్ష కు పూనుకున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం ఇంటి చుట్టూ పోలీస్ లు మోహరించి గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాష శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్ల కాలంగా ఉద్యోగాల నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి శాస్త్రీయ ప్రమాణాలు లేకుండా వెంట వెంటనే నోటిఫికేషన్లు వేసి యువత ఆగ్రహం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తు న్నారని ఆరోపించారు. దాంట్లో బాగానే గ్రూప్-2 పరీక్షను నిర్వహిస్తామని చెప్పడం దారుణమని పేర్కొన్నారు. ఆశాస్త్రీయమైన ఈ పరీక్షా నిర్వహణను వ్యతిరేకిస్తూ గ్రూప్ 2 అభ్యర్థులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ సమాజం మద్దతునిస్తుందన్నారు. అరెస్ట్ చేసిన వారందరిని విడుదల చేసి పరీక్షలు వాయిదా వేయాలని తెలంగాణ జన సమితి డిమాండ్ చేస్తుందని, లేని పక్షంలో అన్ని పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని రాష్ట్ర బంద్ కూడా పిలుపునివ్వడానికి సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఎస్ఐ ఉద్యోగం సాధించిన యువతికి సన్మానం

వనపర్తి : వనపర్తి నియోజక వర్గం గోపాల్‌పేట్ మండలం ఏదుల గ్రామంలో ఎస్ఐ ఉద్యోగం సాధించిన యువతి మహేశ్వరిని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి శనివారం ఆమె నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని తెలుపుతూ అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మున్నూరు జయకర్, నాగర్ కర్నూల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము, సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, చంద్రమౌళి, శ్రీహరి, రవి, అసెంబ్లీ ప్రెసిడెంట్ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యుగేందర్ రెడ్డి, ఆర్‌టిఐ జిల్లా చైర్మన్ కొంగి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి, శ్రీరంగాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నగౌడ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, బాలు, నరేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

ఆత్మ కూర్ : ఆత్మకూరు పట్టణంలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నేతాజీ నగర్ నందు రెండో వార్డు ఎస్‌డిఎఫ్ నిధుల కింద ఒక కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎస్సీ కాలనీలలో ఐదో వార్డు నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి 'మన ఊరు మనబడి' కార్యక్రమాలో కింద 45 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన పాఠశాల భవనానికి భూమి పూజ చేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు,వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పిఎసిఎస్ అధ్యక్షులు కృష్ణమూర్తి (ఆత్మకూరు) లక్ష్మీకాంత్ రెడ్డి(రే చింతల)కౌన్సిలర్లు రామకృష్ణ, పోషన్న ,టిఆర్ఎస్ నాయకులు జానకి రాముడు, మాసన్న, కర్రె శ్రీను, అనిల్ గౌడ్, మచేందర్ గౌడ్ ,దండు శ్రీనివాసులు, వీరేశలింగం, వెంకట్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పిఏసీఎస్ సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే

కొత్తకోట : సింగిల్ విండో ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని వీటి ద్వారా ఎడ్యుకేషన్, గృహ రుణాలు అందించడం గొప్ప విషయమని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయంలో డీసీసీబీ బ్యాంక్ ద్వారా ఎడ్యుకేషన్, గృహ నిర్మాణం కోసం రుణాలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 102, 108 అంబులెన్స్ వాహనాన్ని, ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరోగ్య సేవలు విస్తరించాయని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 2లక్షల నుండి 5 లక్షల వరకు పెంచిందని గుర్తు చేశారు. ఇటీవల కొత్తకోట కు 30పడకల హాస్పిటల్ మంజూరైందని అందుకు సంబంధించిన నిధులు కూడా మంజూరైనట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ సుఖేసిని, డీసీసీబీ డైరెక్టర్ వంశిధర్ రెడ్డి, పిఏసీఎస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, నాయకులు గాడిల ప్రశాంత్, బాలనారాయణ, కొండారెడ్డి, ఆకుల శ్రీను, వాసుదేవ రెడ్డి, శ్రీనుజి, బాలకృష్ణ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆలన్న యువ ఉద్యోగ యాప్‌ను ప్రారంభం

చదువుకున్న విద్యార్థి ఖాళీగా ఉండకుండా ఏదొక ఉద్యోగం సాధించాలని అందుకే మీకోసం ఓ ప్రత్యేక యాప్ ను రూపొందించి ప్రారంభిస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని బీపీఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆలన్న యువ ఉద్యోగ యాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా మంది నిరుద్యోగులు ఉన్నారని వారి కోసం ప్రత్యేక యాప్ ఏర్పాటు చేసి ఇంట్లోనే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ పోటీ ప్రపంచంలో ఏదైనా ఉద్యోగం సాధిస్తేనే కుటుంబం నడుస్తుందన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో యువకులు చేరిక

కొత్తకోట మండలం నాటెల్లి పెద్దతండా గ్రామపంచాయతీ సంబంధించిన 30మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆల ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ సుఖేసిని, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వంశిధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, గాడిల ప్రశాంత్, బాలనారాయణ, కొండారెడ్డి, శ్రీనివాసులు, నెప్రూ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వర్క్ బుక్స్ అందజేత

రేవల్లి : గోపాల్ పేట్, రేవల్లి ఉమ్మడి మండల కేంద్రంలలో ఒకటి నుంచి ఇదు తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్ మరియు మధ్యాహ్నం వేళలలో రాగి పిండి బెల్లం పంపిణీ స్థానిక " ఎంఆర్ సి " భవనంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ సి సిబ్బంది, చంద్రశేఖర్, నిర్మల, అమృత, మోహన్, శ్రీనాథ్, లావణ్య, కృష్ణ, నరేష్ రెండు మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ సమస్యలపై నిర్లక్ష్య ధోరణి వీడాలి '



వనపర్తి : ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ పోరాట సంఘాల కమిటీ డిమాండ్ చేసింది. యూఎస్‌పీసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం వనపర్తి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కష్ణయ్య, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి. మదిలేటి, చిన్న రాములు, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకల వెంకటనారాయణ పాల్గొని మాట్లాడారు. సిపిఎస్‌ను, ఎన్ఈపి-2020ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సీ వెంటనే ప్రకటించాలని, ఐఆర్ విడుదల చేయాలని కోరారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రమోషన్లకు నోచుకోవడం లేదని, అయిదు సంవత్సరాలుగా బదిలీలు లేవని వారు తెలిపారు. ఈ-కుబేర్లో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. 317 బాధ్యత ఉపాధ్యాయులకు సత్వరమే న్యాయం చేయాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, డిటిఎఫ్, టిపిటిఎఫ్ నాయకులు బి. వెంకటేష్, కే.జ్యోతి, ఎండి హామీద్, అరుణ, ఏ వెంకటేశ్వర్లు, రామన్ గౌడు, భగవంతు, కష్ణయ్య, రియాజ్, అయోధ్య రాముడు, బి. శ్రీనివాసులు, లక్ష్మణ్ నాయక్, నరసింహ, వెంకటేశ్వర్లు, అంబటి స్వామి, చంద్రశేఖర్, అగ్రప్ప, బక్కన్న, హనుమంతు, మురళి, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం

వనపర్తి : జిల్లాలోని కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం చేపట్టేందుకు జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారులు, పిహెచ్‌సిలలో పని చేసే సూపర్‌వైజర్స్, వనపర్తి లోకల్ పిపి యూనిట్లలోని గాంధీనగర్, పీర్లగుట్టలోని ఆశా కార్యకర్తలకు ఒకరోజు ఓరియంటేషన్ క్లాసులు నిర్వహించినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ రవిశంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి లెప్రసీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సంతోషిలత, జిల్లా లెప్రసీ ఆఫీసర్ సాయినాథ్‌రెడ్డి, డాక్టర్ పరిమళ పాల్గొని ప్రసంగించారని తెలిపారు. వనపర్తి జిల్లాలో మొత్తం 23 లెప్రసీ కేసులున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి 31 వరకు ప్రతి ఆశ కార్యకర్త ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రతి ఇంటిని సందర్శించి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు. సర్వే పూర్తైన తర్వాత సంవత్సర కాలం పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

14 నుంచి 24 వరకు మహాత్మాగాంధీ చలనచిత్రం ప్రదర్శన

వనపర్తి : భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి 24వ తేదీ వరకు వనపర్తి జిల్లాలోని ఆరు సినిమా థియేటర్‌లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనునట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 2022లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో సైతం విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శిస్తారని పేర్కొనారు. అమతోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు సైతం వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఆగస్టు, 14వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. 15వ తేదీన ఇండిపెండెన్స్ డే, 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ప్రదర్శించబడదని తెలిపారు. ఆగష్టు, 16వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు.జిల్లాలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

:: NOTICE ::
IN THE COURT OF HON'BLE DISTRICT JUDGE (MACT) AT KARIMNAGAR
O.P.NO. 459 OF 2019.

Between:
Muddasani Madhavi and others. ...Petitioners.
AND
Merugu Srinivas and another. ... Respondents

TO,
R-3] Manneiah S/o K.c Hanumaiah, Aged : Major, occupation : Driver of the Lorry Bearing No. AP-24-TA-1889, R/o H.NO.29-9,Harijanwada,wanaparthi.
R-4] Prakesh Boieni S/o. B. Hanumanth Rao, Aged: major, Occupation: owner of the Lorry bearing No.Ap-24-TA-1889, R/o HNo. 370/565,Rajnagar, Borabonda, Balanagar, Hyderbad.

Where as the petitioners named above have filed the claim petition u/sec 166 (1) (C) of M.V.A.C.T for grant of compensation on account of death of her husband in an accident occurred on 16.09.2017 at 00.30 hours ,on that day in the early morning hours at 5.00 AM the deceased Muddasani Raghuveer Reddy @ Raghuveera Reddy along with his co-employees of Singareni Collieries company limited went to Hyderabad from Centinary Colony of Ramagiri in connection with filing nomination pertaining to Union Elections in Singareni Collieries Limited by engaging a Mini Bus belongs to S.S.Travels bearing Registration No. AP.15.TB.3879 and after completion of said work at Hyderabad, they returned during the night hours on 15.9.2017 from Hyderabad in order to reach Centinary Colony of Ramagiri Mandal in the said bus owned and driven by the Respondent No.1when they reached at Bejjanki X-Road h/o. Muthannapet village of Bejjanki Mandal of Siddipet District the Respondent No.1 drove the said bus in a rash and negligent manner with high speed and dashed to a road side stationed/parked Lorry bearing NO AP-24-TA-1889 on its back side with great force, due to which the deceased Muddasani Raghuveer Reddy @ Raghuveera Reddy sustained severe bleeding injuries all over his body and died; that the accident was occurred only due to rash and sheer negligent driving of the Respondent NO.1 in driving the Mini bus bearing No.AP.15.TB.3879. and where as the notices sent to driver and owner of the parked lorry bearing NO Ap-24-TA-1889 , by the court several times and also by post were returned un- served . hence substitute service is ordered against you.Take notice that the above M.V.O.P is stands **posted on 11-09-2023 at 10-30 A.M** for your appearance and counter if any and in case of your failure to appear by person or through an Advocate on the said date and time before the court mentioned above the matter will be heard and determined in accordance with law.
// By order of the court //

Sd/-
PENCHALA MURAHARI RAO
Council for pettioner

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్
3
ఆదివారం 13 ఆగస్టు 2023

ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్న ఎస్పీ



అచ్చంపేట రూరల్ : శ్రీశైలం ఉత్తరద్వారంగా ఖ్యాతిగాంచిన ఉమామహేశ్వర క్షేత్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనోహర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజలలో పాల్గొన్నారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు, పూజారి వీరశాస్త్రి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ దంపతులను సన్మానించారు. ఎస్పీ మనోహర్ క్షేత్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను, వసతులను అలాగే నిత్యాన్నదానాన్ని సందర్శించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, అచ్చంపేట ఎస్సై గోవర్ధన్, సిద్దాపూర్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ దినోత్సవం



కందనూలు : భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ లక్షణాచారి భవన్ ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ అరుణ పతకాన్ని జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ భారత దేశంలో అమలు పరచాలి ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాలలో రాటుదేలి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ స్వాతంత్రం మా జన్మహక్కని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో జాతీయ సంఘంగా అగ్రభాగాన నిలిచిందన్నారు. శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సేవ్ పబ్లిక్ సెక్టార్, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 87 సంవత్సరాలు పూర్తిచేసుకుని 88వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్, సహాయ కార్యదర్శి నితిన్, నాయకులు శివరాం, తరుణ్, పవన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రసత్యం వర్ధంతి



కందనూలు : జిల్లా కేంద్రంలో శనివారం మత్స్య సహకార సంఘం, జిల్లా తెనుగోళ్ల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఎర్రసత్యం వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భం గా జిల్లా తెనుగోళ్ల విద్యావంతులు మత్స్య సాహకార సంఘం నాయకులు మాట్లాడుతూ ఎర్రసత్యం తెలుగు జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఎర్రసత్యం ధైర్యశాలిని, జడ్చర్ల ఎమ్మెల్యేగా చేసిన కృషిని గుర్తుకు చేసుకున్నారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా చీఫ్ ప్రమోటర్ వాకిటి ఆంజనేయులు, డైరెక్టర్స్ లింగస్వామి, సహదేవుడు, తెనుగోళ్ళ విద్యావంతుల వేదిక నాయకులు డాక్టర్ మల్లికార్జున్, నిరంజన్, వీరంరాజీపల్లి సొసైటీ అధ్యక్షు లు శ్రీశైలం, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి సందు యాదగిరి, గోవిందాయ పల్లి,గన్యాగుల, అవురాసిపల్లి, తూడుకుర్తి మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు ఆంజనేయులు, మహేష్ ,శోభన్,ఆంజనేయులు, నాయకు లు శివయ్య, తిరుపతయ్య, యాదగిరి మహేష్, జిల్లా బీసీ సంఘం నాయకులు పిడికిళ్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి



వెల్దండ : వెల్దండ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం పాఠశాల ప్రిన్సిపల్ షకీలా సుల్తానాకు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో నాణ్యమైన భోజన అందించడం లేదన్నారు. విద్యార్థులకు కావాల్సిన బెంచీలు లేవని, విద్యార్థులకు కావలసిన తరగతి గదులు లేవని తెలిపారు. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు వెంటనే నూతన భవనం నిర్మించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు వినతిలో పేర్కొన్నారు.

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



తిమ్మాజిపేట : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు, రావడంతో రైతులు, ప్రజాప్రతినిధులు సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పాలమూరు-రంగారెడ్డి పర్యావరణ అనుమతులు రావడం అనేది అవరోధాలను అధిగమిం చిన పోరాటఫలం అని ఇది కుట్రలను ఛేదించిన సంకల్పబలం అన్నారు. రైతును రాజు చేయాలని రైతుబంధు, రైతుభీమా ఇస్తూ రైతుకు వెన్నుదండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు తర్వాత అంత పెద్ద సాగునీటి ప్రాజెక్టు పాలమూరు-రంగారెడ్డి అన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, కో-ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రజాక్, మార్కెట్ డైరెక్టర్ కవిత, నాయకులు స్వామి, వెంకటేష్, లింగం, జగన్, రాజ్, ప్రశాంత్, సైఫుద్దీన్, ఇబ్రహీం జోగు శేఖర్, శివ, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఉప్పునుంతల : మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన తాళ్ల జంగయ్య(65) కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. పేద కుటుంబానికి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు రూ.5వేలు నగదు 50కిలోల బియ్యం వారి కుమారుడు తాళ్ల శ్రీనుకు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కైలాబ్ రెనయ్య, బీసీ సంఘము ప్రసిడెంట్ యాదయ్య, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత చిత్రం ఉచిత ప్రదర్శిన : కలెక్టర్



కందనూలు : భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 నుండి 24 వరకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని 5 సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మాగాంధీ చలన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనునట్లు కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. 2022లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో సైతం విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించగా, జిల్లాలో వేలాది మంది విద్యార్థులు గాంధీ సినిమాను వీక్షించారని తెలిపారు. విద్యార్థులను థియేటర్ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తారన్నారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అనంతరం ప్రైవేట్ పాఠశాలలకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. అమృతోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు సైతం వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ నెల 14న ఉదయం 8 నుండి 11.30గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 15న ఇండిపెండెన్స్ డే, 20న ఆదివారం కారణంగా చిత్రం ప్రదర్శించబడదని తెలిపారు. 16నుండి 24 వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒక థియేటర్, కల్వకుర్తిలో రెండు థియేటర్లు, కొల్లాపూర్, అచ్చంపేటలో ఒక్కో థియేటర్ చొప్పున జిల్లాలో మొత్తం 5 థియేటర్లలో సినిమా ప్రదర్శింస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో థియేటర్ల నిర్వాహకులు, విద్యా శాఖ, రవాణాశాఖ, పోలీ సు శాఖ, సమాచార పౌర సంబంధాలశాఖ అధికారులు గాంధీ చలనచిత్ర ప్రదర్శనకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సమన్వ యం చేస్తారని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పర్యావరణ అనుమతులు కేసీఆర్ విజయం : ఎమ్మెల్యే



కొల్లాపూర్ : పాలమూరు-రంగారెడ్డికి అనుమతులు సాధిచడం కేసీఆర్ ప్రభుత్వం సాధించిన చారిత్రక విజయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రం నుండి నార్లాపూర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు వరకు ర్యాలీగా వెళ్లి ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు వచ్చినందుకు ప్రాజెక్ట్ దగ్గర సీఎం కేసీఆర్ చిత్ర పటానికి ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజు చేయాలని రైతుబంధు, రైతుభీమా ఇస్తూ రైతుకు వెన్నుదండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు తర్వాత అంత పెద్ద సాగునీటి ప్రాజెక్టు పాలమూరు-రంగారెడ్డి అన్నారు. భూ నిర్వాసితుల సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి కుడికిళ్ల రైతులకు న్యాయం చేశామన్నారు. ఎర్రగట్టు, బొల్లారం గ్రామ ప్రజలకు ఇండ్ల స్థలాల పొజిషన్ పట్టాలను అందజేశామన్నారు. ఇది కుట్రల ను ఛేదించిన సంకల్పబలమన్నారు. తెలంగాణ తలరాత మార్చుతున్న భారీ డిజైనింగ్ పాలమూరుకు తీరని ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రత్యక్షంగా, పరోక్షంగా 40కి పైగా కేసులు వేసి ప్రాజెక్టుకు పురిట్లోనే గొంతు నులిమే ప్రయత్నం చేసిందన్నారు. ద్రోహం తలపెట్టి న కేంద్రం, పగబట్టిన ఏపీ సర్కారు అడుగడుగునా అడ్డుకున్నా యన్నారు. 70ఏండ్ల నడిగడ్డ తండ్లాట కు తెరదించుతూ ప్రాజెక్టు ఇక పరుగులందుకుంటున్నారు. దక్షిణ తెలంగాణలోని 12.3లక్షల ఎకరాలకు ఇది మరో కాళేశ్వరం కానుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

పురుగు మందు డబ్బాలతో స్కూల్ స్వీపర్లు నిరసన

నవతెలంగాణ- కందనూలు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో పురుగు మందు డబ్బాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరిగౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 160మంది స్కూల్ స్వీపర్లు కేవలం రూ.1623 అతి తక్కువ వేతనంతో 49రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల తీవ్రమైన అవస్థలు పడుతున్నామని బ్రతుకు భారంగా మారిందని, ఇక మాకు ఆత్మహత్య లే శరణ్యమని స్కూల్ స్వీపర్లు వాపోయారు. జీవితాంతం విధులు నిర్వహిస్తూ మరణించిన స్వీపర్ల కుటుంబాలకు కనీసం పెన్షన్ సౌకర్యం కూడా లేదన్నారు. తెలంగాణ వస్తే మా ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఆశపడ్డ స్కూల్ స్వీపర్లకు నిరాశ మిగిలిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.27వేలు చెల్లించాలని చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసుల ఉద్యోగాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, వెంకటయ్యగౌడ్, అర్జున్, రామస్వామి, నారాయణ గౌడ్, వెంకటయ్యగౌడ్, నారాయణ, నిరంజన్, పుల్లయ్య, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన సీపీఎస్ ఉద్యోగులు



కందనూలు : సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చెయ్యాలనే డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర కంట్రిబూటరీ పెన్షన్స్‌కి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం నుండి సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేల సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కంట్రిబూటరీ పెన్షన్స్‌కి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీరం అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 2లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు సీపీఎస్ విధానం వల్ల భద్రత లేని జీవితం గడుపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, అజయ్, నాగేశ్వరావు, నర్సింహా, నిరంజన్, కార్తీక్ కుమార్, మోహన్ పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్ : ఉద్యోగుల పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ విధానము రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏకైక లక్ష్యంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి శనివారం అచ్చంపేట డివిజన్‌లోని అన్ని కార్యాలయాల, పాఠశాలల ఉద్యోగులు, ఉపాధ్యాయులు దాదాపు 500మంది బస్టాండ్ ఆవరణ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం అచ్చంపేట నుండి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముందుసెకండ్ ఏఎన్ఎంల వంటా వార్పు




కందనూలు: రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం ఏఎన్ఎంలు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఆయన అన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసేందుకై ఫిబ్రవరి 26, 2016న తమరు జీవో నెంబర్ 16 కూడా విడుదల చేశారన్నారు. ఆ జీవో నెంబర్ 16 అనుసరించి ఏప్రిల్ 30వ తేదీన 5554 మందిని రెగ్యులర్ చేశారు. అందులో హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్లు కూడా ఉన్నారన్నారు. గత 15 సంవత్సరాల నుండి ఎన్‌హెచ్‌ఎంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న మమ్మల్ని భేషరతుగా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాక శ్రీనివాసులు, సెకండ్ ఏఎన్ఎం ఏఐటీయూసీ జిల్లా సమితి జిల్లా అధ్యక్షురాలు ఫర్వీణ, కార్యదర్శి శ్రీవిద్య, హిమబిందు, బాగ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి నితిన్‌కుమార్ సెకండ్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న కాంట్రాక్టు సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి సెకండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మనెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. తక్షణమే సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, హైమావతి, కృష్ణవేణి, లక్ష్మీ, నరసమ్మ, చంద్రకళ, రాజేశ్వరి, కళావతి, సునీత, జలజ, జ్యోతి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, యూటీఎఫ్, డీటీఎఫ్ సంఘీభావం తెలిపాయి.



బైకును ఢీ కొట్టిన కారు..

- తల్లి, తండ్రి, కొడుకు మృతి
- కొడుకు పుట్టినరోజే చావురోజు కావడం విచారకరం..
- ఒంటరిగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి నిఖిత



ఊరుకొండ : మండల కేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ఎన్‌హెచ్167 ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం లో తండ్రి, కొడుకులు అక్కడికక్కడే మృతి చెందగా తల్లి, కూతురు తీవ్రగాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై డి.లెనిన్, స్థానికుల కథనం ప్రకారం.. కల్వకుర్తి పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన టేకులపల్లి వెంకటయ్య, అనిత దంపతులు తమ కుమారుడు రామ్‌చరణ్ పుట్టిన రోజు సందర్భంగా దైవ దర్శనానికని ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లి పూజలు నిర్వహించుకుని తిరుగు ప్రయాణంలో ఊరుకొండ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఓవర్టేక్ చేయబోయి బైక్‌ను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైన తండ్రి వెంకటయ్య (45), కొడుకు రామ్‌చరణ్(5)లు అక్కడికక్కడే మృతి చెందారని ఎస్ఐ తెలిపారు. తీవ్ర గాయాల పాలైన అనిత, నిఖితలను చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వెల్దండ మండల కేంద్రంలోని ఎన్నమ్స్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తల్లి అనిత(42) మృతి చెందినట్లు ఆయన తెలిపారు. తల్లి, తండ్రి, తమ్ముడు ఒకేసారి చనిపోవడంతో ఆ చిన్నారి నిఖిత ఆస్పత్రిలో ప్రాణా లతో పోరాడుతోందని ఎస్ఐ తెలిపారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఒకేరోజు అకస్మాత్తుగా చనిపోవడంతో వారి కుటుంబీకులు, బంధువుల రోధన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి : యూఎస్‌పీసీ



కందనూలు : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించాలని నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలనే తదితర డిమాండ్లతో యూఎస్‌పీడీ ప్రకటించిన దశల వారీ పోరాటంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూపీఎస్‌సీ స్టీరింగ్ కమిటీ కన్వీనర్లు డాక్టర్ యం.శ్రీధర్ శర్మ లక్ష్మణ్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన, వారి ఆర్థిక సామాజిక భద్రతకు గొడ్డలి పెట్టుగా మారిన సీపీఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, సీపీఎస్ అమలుకు కారణమైన పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బేషరతుగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన జాతీయ విద్యా విధానం-2020 తిరోగమన విధానాలను ప్రోత్సహిస్తూ విద్యారంగాన్ని కార్పోరేటుపరం చేసేలా ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తివిద్యలు కులవిద్యల పేరిట ప్రవేశపెడుతున్న విధానాలు కేవలం పరిమిత ఫలితాలనే ఇస్తాయన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు జూలై 1 నుండి అమలు చేసేలా కొత్త పీఆర్సీ కమీషన్‌ను వెంటనే నియమించాలన్నారు. అంతకు మునుపు ఐఆర్ ప్రకటించాలని, బకాయి పడ్డ డిఏలను మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎ.చిన్న య్య, జె.రామస్వామి, టీఎస్ యూటీఎఫ్, డీటీఎఫ్ నాయకులు ఎ.వెంకటేశ్వర్లు, లింగమయ్య, సి.తిరుప తయ్య, మోతీరాం, బి.గోవర్ధన్, శోభన్‌బాబు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల్ని గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు'



కొల్లాపూర్ : ప్రజా సమస్యల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యల్ని గాలికి వదిలి రాజకీయ స్వలాభాల కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్నారు.ఎన్నికలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటుపరం చేస్తూ పేదలకు పొట్టలు కొట్టే విధంగా బీజేపీ వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో గుడిసెలో వేసుకొని పోరాటం చేసిన పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. గృహలక్ష్మికి రూ.5లక్షలకు పెంచాలన్నారు. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులను గ్రామ సభలో ఆమోదించి అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బి.బాలపీర్, ఎం.భాస్కర్ నాయక్, ఎస్‌డి.ముంతాజ్ అలీ, బత్తిని రాజు, బంకల సతీష్, సత్యనారాయణ, బాలు నాయక్, సురేందర్, సంజీవ్, రామకృష్ణ, కార్తీక్, సమీవుల, గోవర్ధన్ పాల్గొన్నారు.

ధర్నాకు వెళ్లకుండా బీఎస్పీ నాయకుల అరెస్ట్



తెలకపల్లి : బహుజన్ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ హౌస్ అరెస్టుకు నిరసనగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించనున్న ధర్నాకు వెళ్లకుండా మండల బీఎస్పీ నాయకు లను ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమని బీఎస్పీ మండల ఉపాధ్యక్షు లు మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్-2 వాయిదా వేయాలని సత్యాగ్రహ దీక్షను చేపట్టనున్న డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌ను శుక్రవారం మధ్య రాత్రి పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం ఏమిటని పరీక్ష వాయిదా వేయాలని కోరితే అరెస్టులు చేస్తారా అని వారు ప్రశ్నించారు. డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ హౌస్ అరెస్టుకి నిరసనగా నియోజకవర్గంలో చేసే ధర్నా కార్యక్రమానికి బయలుదేరి వెళ్తుండగా మండల బీఎస్పీ నాయకు లను నెహ్రూ చౌరస్తా దగ్గర పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించా రు. అరెస్టు అయినవారిలో మండల ఉపాధ్యక్షులు బీమ్బాక్ మల్లేష్, బీఎస్పీ సీనియర్ నాయకులు బైండ్ల శీను, భారీగారి శేఖర్, గణేష్, సంపత్ ఉన్నారు.

కొల్లాపూర్ : పేద విద్యార్థుల భవిష్యత్తు కొరకు గ్రూప్-2 పరీక్షలు వాయిదావేయాలని కోరుతూ బీఎస్పీ చీఫ్ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ శనివారం సత్యాగ్రహ దీక్ష చేస్తానని ప్రకటించడంతో పోలీసులు అతని శుక్రవారం అర్ధరాత్రి నుంచే హౌస్ అరెస్టు చేసినందుకు కొల్లాపూర్ మండల బీఎస్పీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ కొల్లాపూర్ మండల అధ్యక్షులు పోతుగంటి బాలకృష్ణుడు, రాష్ట్ర ఈసీ మెంబర్ గగనం శేఖరయ్య నాగర్‌కర్నూల్ జిల్లా కోశాధికారి కేశపాగ వెంకటేష్, జిల్లా మహిళ కన్వీనర్ విద్యారాణి, జిల్లా కార్యదర్శి కాటం విష్ణు తేజ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండు నుంచి ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ ఆస్పత్రి నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమాల నుండి ఎదిగి, నేడు విద్యార్థులను అణచివేసే చర్యలను చేపట్టడం హేయనీయమన్నారు. మొన్న గ్రూప్-1 సంఘటన మరవకముందే, మరోసారి గ్రూప్-2 ఉద్యోగ అభ్యర్థులను వంచించడానికి పూనుకున్నదని విమర్శించారు. గ్రూప్-2 సిలబస్ మారిందని, విద్యార్థులు చదవడానికి కొంత సమయం కావాలని అడగడం తప్పా అనీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిలబస్ పుస్తకాలే ప్రింట్ కాకుండా, ఎగ్జామ్ నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి, గ్రూప్-2 అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుండి బీఎస్పీ ఆఫీస్ చుట్టూ, డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఇంటి చుట్టూ పోలీసులను మోహరించి, శాంతియుత నిరసన దీక్షలు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి రాంచందర్, మోహన్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, నాయకులు శ్రీహర్ష ముదిరాజ్, పరుశురామ్, సురేందర్, రాంచందర్, లక్ష్మణ్, శివశంకర్, వెంకటేష్, అంజి, బాలనాగులు, మహేష్, నాగరాజు, భాస్కర్, మధు, అర్జున్, మాసన్న, నాగరాజు, నాగార్జున, రమేష్‌లతో పాటు అనుబంధ సంఘాల అధ్యక్షులు డి.రాముడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబం పరామర్శ



తెలకపల్లి : మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన ఉషన్న అనారోగ్యంతో శనివారం మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి ధర్మరాజు గ్రామానికి చేరుకుని ఉషన్న పార్థివదేహంపై పుష్పగుచ్ఛ ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉషన్న పాత్ర ఎంతో ఉందని, మంచి నిజాయితీపరుడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



తిమ్మాజిపేట : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాస్థాయి కబడ్డీ ప్రీమియం లీగ్ పోటీలను శనివారం ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గెలుపు ఓటముల ద్వారా వచ్చే అనుభవాలు జీవితంలో వచ్చే ఆటుపోట్లు తట్టుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పోటీలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ స్వామి, మార్కెట్ డైరెక్టర్ కవిత, ఉపసర్పంచ్ ఇబ్రహీం, లింగం, వెంకటేష్, జగన్, రాజు, ప్రశాంత్ ఉన్నారు.

కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా



వెల్దండ : కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండలం పరిధి లోని మహాత్మాగాంధీ తండాకు చెందిన రఘునాయక్ ఇటివల రోడ్ ప్రమాదంలో గాయపడి ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. రఘునాయక్‌ను కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసి రఘుకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ గడ్డ సర్పంచ్ పంతుల నాయక్, జైరాం నాయక్, లాలు నాయక్, దేశ్య నర్సింగ్, లక్ష్మణ్, కొండల్, రేఖ్య, శ్రీను, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

ఓటు బ్యాంకు రాజకీయాలకు రాలేదు..



వెల్దండ : తండాలకు, గ్రామాలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ రాకతో గ్రామాలు, తాండాలకు మహర్దశ చేకూరిందని పోచమ్మ గడ్డ తండా సర్పంచ్ వరలక్ష్మి పంతుల నాయక్ అన్నారు. మండల పరిధిలోని సిలోనిబావి తాండ అభివృద్ధికై కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా రూ.4లక్షలతో మున్నా సాద్ దేవాలయం చుట్టూ సీసీ రోడ్డు పనులు శనివారం ప్రాంభిచారు. వాటర్ ప్లాంట్ పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాలకు రాలేదని, మంచి మనసుతో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగ్లీటాక్య నాయక్, రమేష్ నాయక్, మణిపాల్, హనుమంతు, బిచ్చా, లచ్చిరాం, సురేష్, లోకా, రవి, మోత్యా, జయరాం, శ్రీను, లక్ష్మణ్, పంతు ఉన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట గద్వాల 4
ఆదివారం 13 ఆగస్టు 2023

బీఆర్ఎస్ లో చేరిక



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మల్దకల్ మండల పరిధిలోని నీలపల్లి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి, లక్ష్మన్న, గోపాల్, రాముడు కర్రెప్ప తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుచుట కు బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. వీరితోపాటు కృష్ణయ్య, ఆచారి రాఘవయ్య, వెంకటన్న, గజ్జలన్న,వెంకటేష్ గౌడ్ లక్ష్మన్న వీరితోపాటు దాదాపుగా 50 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు వీరికి ఎమ్మెల్యే గారు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, ప్రభాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సప్తాహ భజన ప్రారంభం

మల్దకల్: మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సప్తాహ భజన కార్యక్రమాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని భజన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఎమ్మెల్యేకు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి భజన కార్యక్రమాన్ని అర్చకులు వాల్మీకి పూజారులు భజన మండలి సభ్యుల మధ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు రాజారెడ్డి, విజయ్ జెడ్పీటీసీ రాజశేఖర్, ఛైర్మన్ తిమ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న , మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ యాకోబ్, బిఆర్ఎస్ పార్టీ సత్య రెడ్డి, చక్రం రెడ్డి, తూం కృష్ణారెడ్డి, అజయ్, రామచంద్రారెడ్డి , నరసింహారెడ్డి , రమేష్ రెడ్డి ,పట్వారి అరవిందరావు, నరేందర్, మధు నాయకి చంద్రశేఖర్ రెడ్డి,చంద్రశేఖర రావు, నర్సింహులు తిమ్మరాజు,ఈవో సత్య చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భజన సప్తహం ప్రారంభం కాగా అనేకమంది భక్తులు పాల్గొని దేవాలయంలో పూజలు నిర్వహించారు. పెద్దొడ్డి గ్రామానికి చెందిన నారాయణ కుమారుడు నల్లారెడ్డి భక్తులకు భజన మండలి సభ్యులకు అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు మధుసూదనాచారి,పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

ఇండ్లపై జాతీయ జెండాని ఎగరవేద్దాం

నవతెలంగాణ -గట్టు



మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో స్వసంత్ర దినోత్సవం పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్ర మంపై గట్టు శాఖ అధికా రులు ప్రచారం నిర్వహించారు. గట్టు మండలం మాచర్ల గ్రామంలో జాతీయ జెండాలతో ప్రతి ఇంటికి మరియు ప్రతి షాపుకు త్రివర్ణ పతాకాలను అందించారు. అందులో భాగంగా, ప్రచారంలో పాల్గొని వారి చేతుల మీదుగా జాతీయ జెండాను అందచేశారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, నాగరాజు మాట్లాడుతూ.ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు..భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది అని అన్నారు. ఈ బ్యానర్‌లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.నివాసితులు తమ ఇళ్లలో జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు.కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, అడ్వైసర్ సుధీర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్,మల్లేష్, దనుజెయ్,రవి, తిమప్పా, అనివేష్ రావు, బ్రాంచ్ మాస్టర్స్, చంద్ర మోహన్, సాయి కృష్ణ, అమీన్ సాబ్,పవన కుమార్, పరమేశ్ గౌడ్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

బీఆర్ఎస్ లో చేరిక



ఊట్కూర్ : కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ పార్టీలో ప్రజల ఇతర పార్టీ కార్యకర్తలు చేరికలు కొనసాగిస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని ఇతర పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలు చిన్న పొర్ల ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమం చిన్న పొర్ల గ్రామ ఎంపిటిసి రవి ప్రసాద్ రెడ్డి చిన్న పొర్ల గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ ఎం షకీల్. అల్తాఫ్ ఆడేం సలీం శంకరప్ప ఇస్మాయిల్ బాలప్ప అమీర్ ఇంతియాజ్ రాంపూర్ షే ర్పు ముజ్జమిల్. కుర్షిత్ పాల్గొన్నారు

రామాంజనేయులుకు ఉత్తమ గ్రంథపాలకుల పురస్కారం



జోగులాంబ గద్వాల : రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో శనివారం జాతీయ గ్రంథపాలకుల దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన గ్రంథపాలకుడు రామాంజనేయులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి చేతులమీదుగా ఉత్తమ లైబ్రేరియన్ గా రాష్ట్ర అవార్డు అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 37 మందికి అవార్డులు రాగా వారిలో రామాంజనేయులు ఉత్తమ సేవలు అందించినందుకు గాను బెస్ట్ లైబ్రేరియన్‌గా అవార్డు తీసుకోవడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ రామన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

' చిరు వ్యాపారులకు సమయం ఇవ్వాలి '

కోస్గి : మున్సిపాలిటీ కేంద్రంలో 167జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో చిరు వ్యాపారులకు కొంత సమయాన్ని ఇవ్వాలని టిపిసిసి సభ్యులు వార్ల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం శివాజీ చౌరస్తాలోని మహబూబ్నగర్- తాండూర్ ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణ పనులు చేపట్టకముందే అఖిలపక్ష నాయకులకు, వ్యాపారస్తులకు, చిరు వ్యాపారులతో చర్చించి నిర్ణయం తీసుకొని ఉంటే ఈ సమస్య ఉత్పన్నమ య్యేది కాదని అన్నారు. రాత్రికి నోటీసులు ఇచ్చి తెల్లారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. చిరు వ్యాపారులకు కొంత సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా హామీ ఇస్తేనే ధర్నాను విరమిస్తామని బిస్మించుకొని కూర్చోవడంతో పోలీసులు జోక్యం చేసుకొని మున్సిపల్ అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బెజ్జు రాములు, యువజన అధ్యక్షులు టెంటు నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, కౌన్సిలర్లు భాను నాయక్, ఇద్రిస్, గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అన్న కిష్టప్ప, తుడుం శ్రీనివాస్, రాఘవరెడ్డి, సుధాకర్ గౌడ్, మైపాల్ రెడ్డి, దేవేందర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్ -2పరీక్షలు వాయిదా వేయాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా లో గ్రూప్ -2పరీక్షలు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు మోహన్, నరహరి మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న అభ్యర్థుల పై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి అక్రమంగ అరేస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. టిఎస్పిఎస్ బోర్డు తక్షణమే స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ కార్యదర్శి నరహరి డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో వెంకటేష్, అక్షయ్, సన,నరేష్, నితిన్, రమేష్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.



చేనేత వస్త్రాలను ధరిద్దాం చేనేత కార్మికులను ప్రోత్సహిద్దాం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ చేనేత దినోత్సవ వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరయ్యారు. ఎమ్మెల్యే, కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిగ్రీ ,జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేనేత వస్త్రాలు ధరించి ఫ్యాషన్ షో నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత అనేక మంది కులాలకతీతంగా చేనేత పరిశ్రమ చేపట్టి ఉపాధి పొందుతున్నారని అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిందని అన్నారు. ప్రపంచంలోనే గద్వాల చీర అంటే ఒక ప్రత్యేకత ఉందని, నాడు ఉన్నత కుటుంబాలు మాత్రమే గద్వాల చీరలు కట్టుకునే వారని ప్రస్తుతం సామాన్య కుటుంబాలు కూడా గద్వాల చీర కట్టుకోవాలని తపన ఉందన్నారు. గద్వాల చీర కున్న బ్రాండ్ ఇమేజ్ ను కాపాడుకోవడానికి పవర్ లూం వస్త్రాలను వాడ రాదని అన్నారు. చేనేత కార్మికుల అభివృద్ధి కొరకుప్రభుత్వం చేనేత మిత్ర చేనేత, భీమా ఇతర ముద్ర యోజన పథకాలు అమలుచేసి ఆదుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మారుతున్న లైఫ్ స్టైల్ ప్రకారం గద్వాల చీరల ప్రఖ్యాతి ఇంకా పెంచాలని ఫ్యాషన్ షో తదితర ఆకర్షణీయమైన కార్యక్రమాలు చేయడం



వల్ల గద్వాల చీరలకు మరింత ఖ్యాతి పెరుగుతుందని అన్నారు. అన్ని విధాలుగా చేనేత కార్మికులకు అండగా ఉంటాను ప్రభుత్వపరమైన సంక్షేమ పథకాలను అమలుచేసి ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానని. భవిష్యత్తులో చేనేత కార్మికుల వ్యవస్థను కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయని అన్నారు. చేనేత కళను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2010 లో జాగ్రఫీ చేనేత ఇండికేషన్ గుర్తించిందని ప్రపంచంలోనే గద్వాల చేనేత చీరలంటే ఎంతో ఖ్యాతి ఉందని అన్నారు. చేనేతల అభివృద్ధి కొరకు అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. అధికారులు ప్రజలు చేనేత వస్త్రాలు ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వస్త్రాలు ఇంకా ప్రచారం పొందడానికి డిఆర్డిఏ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ముఖ్యంగా చేనేత చీరలకు దీటుగా పవర్ లూమ్ వస్త్రాలు వస్తున్నాయని, వాటి వల్ల చేనేత కార్మికులు నష్టపోతారని అన్నారు. చేనేత చీరలు, పవర్ లూం చీరల మధ్య వ్యత్యాసం, తేడాలను గుర్తించేలా రెండు వీడియోలు తయారుచేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మొదటిసారిగా జిల్లాలో ఫ్యాషన్ షో నిర్వహించడం వల్ల ఇంకా అనేకం ప్రాంతాలలో చేనేత వస్త్రాల ఉనికి చాటి చెప్పినట్లు అవుతుందని అన్నారు. చక్కని అభినయంతో , ధైర్యం తో సాంప్రదాయంగా చేనేత వస్త్రాలు ధరించి ఫ్యాషన్ షో నిర్వహించిన విద్యార్థులను కలెక్టర్ గారు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు ఎంపీపి విజయ్ , జెడ్పీటీసీ రాజశేఖర్, కౌన్సిలర్ శ్రీమన్నారాయణ, చేనేత అభివృధి అధికారి గోవిందయ్య జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, సంబంధిత అధికారులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా సినిమా థియేటర్లో గాంధీ చిత్రం ప్రదర్శన

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల14వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జిల్లాలోని సినిమా థియేటర్ లలో జాతిపిత మహాత్మాగాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినీమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించగా, లక్షలాది మంది విద్యార్థులు వీక్షించినట్లు తెలిపారు. విద్యార్థులను థియేటర్ ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చిన విషయాన్ని గుర్తు చేశారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.14వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 15వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని తెలిపారు. 16వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని వివరించారు. థియేటర్ ల నిర్వాహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ, సమాచార శాఖ అధికారులు సమన్వయంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నారాయణపేటలోని మనోహర్, మహేశ్వరి మక్తల్ లో వెంకటరమణ, రాఘవేంద్ర, కోస్గి లక్ష్మి, వనమాంబ లలో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

2వ ఎఎన్ఎంలు వంటా వార్పు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా లో రాష్ట్ర యూనియన్ పిలుపు లో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు కాంట్రాక్ట్ ఎఎన్ఎం 2 నాయకుల ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కాంట్రాక్టు ఏఎన్ఎం లను రాత పరీక్షలు లేకుండా. కరోనా సమయంలో వాళ్ళ చేసిన కృషిని త్యాగాన్ని తెలంగాణ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని తక్షణమే కాంట్రాక్ట్ లను రెగ్యులరైజ్ చేసేంతవరకు నిత్యం ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న. కాంట్రాక్టు ఏఎన్ఎంల జిల్లా



అధ్యక్షురాలు పద్మ. నాయకులు జ్యోతి. నాగలక్ష్మి. భారతీదేవి. పార్వతమ్మ. రేణుకా దేవి. మహేశ్వరి, సరస్వతి రాధా ,అరుణ, పావని, కాంట్రాక్ట్ లు పాల్గొన్నారు.

చిన్నోనిపల్లి రైతులపై కేసులు ఉపసంహరించుకోవాలి: సీపీఐ(ఎం)

జోగులాంబ గద్వాల : చిన్నోనిపల్లి రిజర్వాయర్ ను రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేసిన నిర్వాసిత రైతులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరి ంచుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ, వెంకటస్వామి జిల్లా కమిటీ సభ్యులు వివి. నరసింహ డిమాండ్ చేశారు. రైతులపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని రిజర్వాయర్ పనులు సజావుగా జరిగేందుకు సహకరించాలని అధి కారులు అప్పట్లో రైతులను కోరితే రైతులు అందుకు సహకరించారని. కానీ పోలీసులు రైతులను మభ్యపెట్టి కేసులు చేయడం సరికాదని అన్నారు. రిజర్వాయర్ కోసం సర్వస్వం కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న రైతులను కేసుల పేరుతో పోలీసులు మళ్లీ ఇబ్బందులు పెట్టడం విచారణ పేరుతో రైతులను పోలీస్ స్టేషన్లచుట్టూ తిప్పడం అభ్యంతరకరమని తెలిపారు. మాది రైతుల ప్రభుత్వం అంటూ చెప్పుకునే వారు రైతులపై కేసులు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. నిర్వాసిత రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు . నరసింహ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

ఘనంగా అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమరశీల విద్యార్థి ఉద్యమాల సారథి అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 87వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జిల్లా కేంద్రంలో ని స్థానిక గద్వాల జిల్లా కార్యాలయం ముందు జెండావిష్కరించి ఆవిర్భావ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క సమావేశానికి అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా మాజి ఉపాధ్యక్షులు గంట పరేష్ బాబు ,జిల్లా నాయకులు మాజి జిల్లా నాయకులు మహేష్, మురళి, పాషా, రంగన్న, అలాగే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు నరేష్, డివిజన్ నాయకులు వీరేష్, హనుమంతు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

100వ రోజు జిల్లా కేంద్రంలోమహాధర్నా

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్



కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గత 95 రోజులుగా రిలే దీక్షలు కోటకొండమండల సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నడు స్తున్నాయి. శనివారం కోటకొండ మండల సదన సమితి కో కన్వీనర్ బి. రాము ధర్నా శిబిరానికి హాజరై మాట్లాడుతూ మండలాల పునర్వ్యవస్థీకరణ 2016 లో ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు అనేకమార్లు ప్రభుత్వానికి- జిల్లా అధికారులకు ,ప్రజాప్రతినిధుల ద్వారా విన్నవించినప్పటికీ మండలం ఏర్పాటు కాలేదు. అందువలన అనివార్యమైన పరిస్థితుల్లో రిలే దీక్షలకు పూనుకోవాల్సి వచ్చింది. మండలాల ఏర్పాటు పూర్తిగా రాజకీయ ప్రక్రియగా మారిందన్నారు. ఈ విధానము రాష్ట్రంలో నడుస్తున్నది.కాబట్టి ఇందులో భాగంగా కోటకొండ మండల సాధన సమితి నారాయణపేట శాసనసభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి నీ కలిసి అన్ని అర్హతలు గల కోటకొండను మండలం చేయించాలని జూలై 4న మండల సాధన సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరాగా, ఎమ్మెల్యే మాట్లాడుతూఎన్నికల తర్వాత ప్రయత్నిస్తాను అని ఆ సమస్యను ప్రక్కన పెట్టారన్నారు. . కానీ ఈ ప్రాంత ప్రజలు మరియూ మండల సాధన సమితి పట్టుసడలకుండా తమ పోరాటాన్ని కొనసాగించారు.

ఐక్య ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం : యూఎస్‌పీసీ



నారాయణపేట టౌన్ : దీర్ఘకాలిక ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని మునిసిపల్ పార్కుముందు యు.ఎస్.పి.సి నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టీఎస్ యుటిఎఫ్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు వేణుగోపాల్ టి పి టి ఎఫ్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 24వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.ఈ ధర్నాలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నారాయణపేట జిల్లా నాయకులు శివ రాములు,రామకృష్ణ, పరం దాములు, దశరథ్, గజలప్ప చంద్రశేఖర్ ,వెంకటస్వామి, వెంకట్ నాయక్ ,భరత్ కుమార్,రాములు, నారాయణ గురుజి, భీమయ్య, మాణిక్ రావు పాల్గొన్నారు.

అధిక దిగుబడులు వచ్చేలా వ్యవసాయం చేయాలి..

ఊరుకొండ : ఆధునిక పద్దతిలో అధిక దిగుబడులు వచ్చేలా నూతన ఒరవడితో వ్యవసాయం చేయాలని కె.వి.కె. పాలెం శాస్త్రవేత్తలు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ శైల అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో పాలెం గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామీణ భాగ్యస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో సాగు చేసే విధానాలు.. పంటల దిగుబడులు, ఆదాయాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కె.వి.కె పాలెం విద్యార్థినిలు ఆశ్వియ సభ, అమూల్య గౌడ్, చందన, హరీష,అశ్వినిశెట్టి. సర్పంచ్ కృష్ణయ్య, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, రైతులు, తధితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కు తరలిన సీపీయస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ సీపీఎస్ ఈయూ) ఆధ్వర్యంలో ఈరోజు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి టిఎస్ సిపియస్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధ్యాయులు తరలి వెళ్ళారు. గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక టిఎన్జీఓ భవన్ నుండి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అంతా కలిసి జెండా ఊపడంతో ఛలో హైదరాబాద్ కార్యక్రమ బస్సులు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు ,రాష్ట్ర సహ అధ్యక్షులు విష్ణు లు మాట్లాడుతూ - జిల్లా వ్యాప్తంగా సీపీయస్ మరియు ఒపియస్ ఉద్యోగ ఉపాధ్యాయులు 12 బస్సుల్లోను , 50 కార్లలోను, 20 తుఫాన్ లలో హైదారాబాద్ కు భారీ స్థాయిలో తరలి వెళ్ళారు.రెండు బస్సుల్లో మహిళా ఉద్యోగ ఉపాధ్యాయినిలు వెళ్లారు. కార్యక్రమంలో టిఎస్ పిఎస్ ఈయు రాష్ట్ర సహ అధ్యక్షులు విష్ణు, జిల్లా అధ్యక్షుడు వడ్డే నాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి,జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చన్న,జిల్లా క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ నరసింహ,జిల్లా సహ అధ్యక్షులు కరణం నగేష్ ,ప్రతాప్ రెడ్డి, సాతర్ల రఘు, టీఎన్జీవో రాష్ట్ర సెక్రటరీ భీమన్న, జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గువ్వలదిన్నె,ఇర్కిచేడుల్లో ఎమ్మార్పీఎస్ పర్యటన

గట్టు : ఏబిసిడి వర్గీరణ ద్వారానే మాదిగ ఉప కులాల ప్రజలకు అన్ని రంగాల్లో సామాజిక న్యాయం జరుగుతుందని,మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ అన్నారు.గతంలో ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం ద్వారానే 20,000 వేల ఉద్యోగాలు సాధించారని అన్నారు.అప్పట్లో కొంతమంది కుట్రవల్ల సుప్రీంకోర్టు ద్వారా ఏబిసిడి వర్గీకరణ బిల్లు కొట్టివేసిందన్నారు. ఏబిసిడి వర్గీకరణ సాధించే వరకు జిల్లాలోని మాదిగ ఉపకులాల ప్రజలు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాలుపంచుకొని కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ఆమోదం చేసేవరకు ఉద్యమంలో పాలుపంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ కే టి దొడ్డి మండల ఇంచార్జీలు జంబయ్య మాదిగ, ఇర్కిచేడురంగస్వామి .గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

గట్టు : మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో గాంధీ చౌక్ లోని కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఉంటున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాచర్ల వెంకటస్వామి గౌడ్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణకి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కనుక గట్టు మండలంలోని ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున వచ్చి జెండా ఆవిష్కరణ విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఛలో హైదరాబాద్ కు తరలిన ఉద్యోగ, ఉపాధ్యాయులు

జోగులాంబ గద్వాల : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ సీపీఎస్ ఈయూ) ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లారు. గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక టిఎన్జీఓ భవన్ నుండి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అంతా కలిసి జెండా ఊపడంతో ఛలో హైదరాబాద్ కార్యక్రమ బస్సులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు ,రాష్ట్ర సహ అధ్యక్షులు విష్ణు, జిల్లా అధ్యక్షుడు వడ్డే నాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి,జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చన్న,జిల్లా క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ నరసింహ,జిల్లా సహ అధ్యక్షులు కరణం నగేష్ ,ప్రతాప్ రెడ్డి, సాతర్ల రఘు, టీఎన్జీవో రాష్ట్ర సెక్రటరీ భీమన్న, జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీలో చేరికలు

మల్దకల్ : మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు నెంబర్లు తోపాటు 300 మంది దాకా కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది గద్వాల పట్టణంలోని జెడ్పి చైర్ పర్సన్ నివాసంలో మల్దకల్ మండల కేంద్రానికి చెందిన ఉప సర్పంచ్ సీకిల మల్దకల్, వార్డ్ మెంబర్ చిన్న కిష్టన్న అధ్వర్యంలో మల్దకల్ మండల కేంద్రం నుంచి గద్వాల కు బారీ ఎత్తున 300 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీ కార్యకర్తలతో వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు...ఉప సర్పంచ్ సీక్కిల మల్దకల్, వార్డ్ సభ్యులు చిన్న కిష్టన్న,నాగేష్ తో పాటు మాజీ వార్డ్ సభ్యులు గోవింద్, జయనందం,కోండపకు ఏస్సేపు, దుబ్బన్న, సంటేన్న, నిమ్మకాయల మున్నెప్ప,ఎరుపుల గోవింద్,గ్రామ మహిళలు, కార్యకర్తలు,నాయకులను జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, మల్లేందొడ్డి మద్దిలేట్టి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,మధు, అనంతపురం రాముడు,మల్దకల్ గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు..

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్కూర్ గ్రామ ప్రజలు.

పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ. మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన ప్రజలు స్వచ్ఛందంగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో ఇస్రాయెల్, యువరాజు, ఏసురత్నం ఆధ్వర్యంలో 30 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు...వారిని జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి,గట్టు సత్యనారాయణ, ఇమ్మానేయిల్ తదితరులు ఉన్నారు..

